పనులు త్వరగా పూర్తి చేయాలి



సంగెం: సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీపీ కళావతి



నర్సంపేట రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కళావతి

- మన ఊరు–మన బడి అభివృద్ధి పనులపై సమీక్ష

నర్సంపేట రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు–మన బడి కార్యక్రమంలో ప్రారంభమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ మోతె కళావతి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మన ఊరు–మనబడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మండల రవీందర్, గోడిశాల రాంబాబు, మొల్గూరి చంద్రమౌళి, ఎంపీటీసీ భూక్యా వీరన్న, ఎస్‌ఎంసీ కమిటీ అధ్యక్షురాలు సంధ్య, ఎంపీడీఓ ఇంద్రసేనారెడ్డి, ఎంఎస్‌ఓ రాంచందర్‌రావు, ఎఫ్‌ఎల్‌ఎస్ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

సంగెం : మన ఊరు–మన బడి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీపీ కళావతి అన్నారు. బుధవారం ఎంపీపీ చాంబర్‌లో మన ఊరు–మన బడి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కొమురయ్య, ఎంఈఓ విజయ్‌కుమార్, ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఎస్‌ఎంసీ చైర్మన్లు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, స్పెషలాఫీసర్ నరేష్‌కుమార్, ఎంపీడీఓ కిషన్, రంగయ్య, ఎంపీఓ రామ్మోహన్, డీసీఈబీ సెక్రటరీ గారె కృష్ణమూర్తి, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

వరంగల్ (పర్వతగిరి) : పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరెడ్డి, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మన ఊరు–మనబడిపై సమీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన 17పాఠశాల్లోని పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ సుశీల్‌కుమార్, ఏఈ కృష్ణాకర్, సర్పంచ్‌లు, విద్యా కమిటీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు బుద్ధి చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



దొంతికి స్వాగతం పలుకుతున్న మహిళలు

నల్లబెల్లి : బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి ఇందిరమ్మ పాలన కోసం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని దస్తగిరిపల్లి, ముచ్చింపుల, రంగాపురం, ధర్మారావుపల్లి, బొల్లోనిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాధవరెడ్డి బుధవారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర చేపట్టారు. మహిళలు మంగళహారతులతోస్వాగతం పలికారు. రైతులు, కూలీలు, గీత కార్మికులు, నిరుద్యోగులను పలుకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మాధవరెడ్డి ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు అధికారంలోకి వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్‌తో ఏర్పాటు చేస్తే.. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని విస్మరిస్తూ.. ప్రాజెక్టుల పేరుతో తెలంగాణను అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన రుణ మాఫీ వడ్డీలకే సరిపోలేదని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటులేదన్నారు. ధాన్యం కొనుగోలు నిర్వాహకులు, మిల్లర్లు రైతులను మోసగిస్తూ దోపిడి చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. గతేడాది వడగాళ్లవానతో పంటలు నష్టపోగా.. ప్రస్తుతం విద్యుత్ కోతలతో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఒక్కపైసా కూడా నేటివరకు పరిహారం అందించలేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. పాల్వాయి శ్రీనివాస్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, వేముల సాంబయ్య, తిరుపతి రెడ్డి, అశోక్, శేఖర్, శివారెడ్డి, పురుషోత్తం సురేష్, జ్యోతి, సంపత్‌రెడ్డి, బాష్‌సింగ్, కట్టయ్య, రఘుపతి, ఉపేందర్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ఖానాపురం : మండలంలోని మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ దామెర రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్ దరఖాస్తు గడువును మార్చి 1వరకు పెంచారన్నారు. అలాగే 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం కూడా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

చేతిపంపు ప్రారంభం



చెన్నారావుపేట : చేతి పంపు నీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్‌కు చెందిన చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బత్తిని అశోక్‌గౌడ్, మధురవాణి అన్నారు. ఈ మేరకు మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ఏర్పాటు చేసిన చేతి పంపును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున్న నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. కోఆర్డినేటర్ ఆకుల అశోక్‌గౌడ్, గంధం శ్రీకాంత్ గౌడ్, పవన్‌కుమార్, సర్పంచ్ తూటి పావని, రమేష్, ఉప సర్పంచ్ బానోత్ వీరన్న, కార్యదర్శి సత్యనారాయణ, వార్డు సభ్యులు అశోక్, శ్రీను, కారోబార్ రాజు, సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం



నర్సంపేట రూరల్ : ఆర్టీసీ ప్రయాణమే సురక్షితమని ఇటుకాలపల్లి సర్పంచ్ మండల రవీందర్ అన్నారు. ఈ మేరకు గ్రామంలో నర్సంపేట బస్సు డిపో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ వాహనాల పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్నారని, దీంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితమని, గమ్య స్థానాలకు త్వరితగతిన చేరుస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్యా వీరన్న, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు



ఖానాపురం : విధుల్లో వైద్య ఇబ్బంది నిర్లక్ష్యం చేయొద్దని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు టీకాలు తప్పకుండా వేయించాలన్నారు. టీకాలు వేసే సమయంలో పిల్లల ఆరోగ్య పరిస్థితులు చూసి వేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భూపేష్, సిబ్బంది ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

వర్ధన్నపేట : మండలంలోని దివిటిపల్లిలో వరి పంట క్షేత్రాలను బుధవారం మండల వ్యవసాయాధికారి రాంనర్సయ్య సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు సలహాలు అందజేశారు. వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భనలో రైతు చల్లా రాంరెడ్డి, రైతులు, ఏఈఓ కావ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళి

నర్సంపేట రూరల్ : కమ్యూనిస్టు అమరత్వం సమాజానికి తీరని లోటని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి అన్నారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేటకు చెందిన గిరబోయిన ఎల్లస్వామి ఇటీవల మృతిచెందగా బుధవారం ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో సంతాప సభను కేశెట్టి సదానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, కొత్త కొండ రాజమౌళి, న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యుడు వెంకటస్వామి, జన్ను రమేష్, మాషూక్, బాబు, రాజమౌళి, సాంబయ్య, రాజేందర్, రవి, రాజయ్య, శ్రీనుపాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం

వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఇద్దరు వ్యక్తులు గుడుంబా రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు బుధవారం పెట్రోలింగ్ నిర్వహించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. తనిఖీల్లో భాగంగా నెక్కొండ మండలం మహబూబ్‌తండాకు చెందిన భూక్యా రవి, అతని భార్య ఈరమ్మ గుడుంబా తయారు చేసుకుని తొర్రూరు, రాయపర్తి ఏరియాలకు తరలిస్తున్నారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద 20లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రవీందర్‌రెడ్డి, కానిస్టేబుల్స్ రాజు, సదానందం పాల్గొన్నారు.

తపాలా పొదుపు ఖాతా మహోత్సవం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పోస్టల్ అధికారులు

నర్సంపేట : ప్రతీ ఒక్కరికి తపాలా పొదుపు ఖాతాను తెరిచేందుకు ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ప్రతి గ్రామం, పట్టణంలో పొదుపు ఖాతా మహోత్సవం నిర్వహిస్తున్నట్లు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపారు. ఈ మేరకు పోస్టాఫీస్‌లో నూతన పథకాల కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అధిక సంఖ్యలో ఈ పొదుపు ఖాతా మేళాలకు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా పోస్టల్ ఖాతా తెరుచుకునే వెసులుబాటును కల్పించిందన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఖాతా తెరచుకునే వారు గూగుల్ ప్లే స్టోర్‌లో పోస్ట్ ఇన్ఫో ఆఫ్ డౌన్ లోడ్ చేసుకుని వారి పేరు, చిరునామా, మొబైల్ నంబర్ నమోదు చేసి రిక్వెస్ట్ రిజిస్టర్ చేసుకుంటే పోస్టల్ సిబ్బంది తమ ఇంటి వద్దకే వచ్చి పొదుపు ఖాతా తెరిచి పాస్ పుస్తకాన్ని అందజేస్తారని తెలిపారు. మరింత సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 18002666868కు ఫోన్ చేయాలని లేదా తమ దగ్గరలోని పోస్టాఫీస్‌లో సంప్రదించాలని కోరారు. నర్సంపేట పోస్ట్ మాస్టర్ దార్ల రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

ఖానాపురం : మండలంలోని రంగాపురం గ్రామంలో శ్మశాన వాటికను నిర్మించి వదిలేయడంతో పిచ్చిమొక్కలు పెరిగాయి. కాగా సాక్షి దినపత్రికలో ఈనెల 21న 'నిరుపయోగంగా శ్మశాన వాటికలు' అనే కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఎంపీఓ పసరగొండ రవి పిచ్చి మొక్కలు తొలగించాలని మంగళవారం ఆదేశించారు. బుధవారం సర్పంచ్ నరేష్, పంచాయతీ కార్యదర్శి సోని డోజర్ సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించారు. కాగా గ్రామ పంచాయతీని ఇన్‌చార్జ్ డీఎల్‌పీఓ కీర్తి ప్రభాకర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, శ్మశాన వాటికను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం పట్ల షోకాజ్ నోటీసు జారీ చేశారు. విధుల్లో, గ్రామపంచాయతీ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

'అక్రమంగా భూ రిజిస్ట్రేషన్'



తహసీల్దార్‌తో వాగ్వాదం చేస్తున్న బాలరాజు

నెక్కొండ : తన భూమిని మరొకరి పేరుపై అక్రమంగా రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ చేశారంటూ.. ఓ వ్యక్తి తహసీల్దార్ కార్యాలయంలో హల్‌చల్ చేసిన సంఘటన ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామానికి చెందిన మురారిశెట్టి బాలరాజు కొన్నేళ్ల క్రితం వరంగల్‌కు వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల తన పేరిట ఉన్న 4ఎకరాల 28 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. 2015వరకు ఆ భూమి బాలరాజు పేరున ఉంది. తండ్రి వారసత్వంగా వచ్చిన 15/ఆ, 19/1 సర్వే నంబర్లు గల భూమి తనకు తెలియకుండా, ఎలాంటి సమాచారం అందించకుండా అధికారులు భూమిని తమ సమీప బంధువుపై రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయమై ఈ నెల 21న తహసీల్దార్ డీఎస్. వెంకన్నను కలిసి తన పేరున ఉన్న పట్టాదారు పుస్తకాన్ని చూపించారు. తన భూమిలో మరొకరు ఎలా కాస్తులో ఉంటారని నిలదీసి, వాగ్వాదానికి దిగాడు. తన భూమిని డబ్బులు తీసుకొని మరొకరిపై రిజిస్ట్రేషన్ చేశారంటూ ఆరోపిస్తూ.. తీవ్ర పదజాలంతో బాలరాజు దూషణలకు దిగాడు. ఇదంతా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో చక్కర్లు కొడుతోంది. తగు విచారణ చేసి న్యాయం చేస్తామంటూ చెబుతున్న సదరు వ్యక్తి వినలేదని తెలిపారు. విధులకు ఆటంకం కలిగించడంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తహసీల్దార్ చెప్పాడు.

దాడి అమానుషం

చెన్నారావుపేట : 'హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై బీఆర్‌ఎస్ నాయకులు దాడులు చేయడం అమానుషమని యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు మైదం రాకేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికార బీఆర్‌ఎస్ పార్టీ తప్పులను ఎత్తిచూపుతున్న పవన్‌ను ఉద్దేశ పూర్వకంగానే చంపడానికి దాడులు నిర్వహించారని, పవన్‌కు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

'కంటి వెలుగు' చరిత్రాత్మకం

జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్



దుగ్గొండి: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్ తదితరులు

దుగ్గొండి : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఓ చరిత్రాత్మకమని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నాచినపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 రోజుల్లో ప్రతి వ్యక్తికి కంటి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మమతారాజు, ఎంపీటీసీ మమతమోహన్, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ గుడిపెల్లి ధర్మారెడ్డి, డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వైద్యాధికారి హుస్సేన్, సూపర్‌వైజర్ భాస్కర్‌గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నర్సంపేట : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 17వ వార్డు ఏఎంసీ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మినుముల రాజు, ఎండి.పాషా, గందె రజితచంద్రమౌళి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఏడీఎంసీ వహిదా, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఎస్‌కె.ఖాజాబీ, వార్డు అధికారులు గంగా, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని వేపచెట్టుతండాలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్, సర్పంచ్ భూక్యా పద్మావతి, నాయకులు భూక్యా వెంకన్న, మౌలానా, పూలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. అలాగే మండలంలోని మనుబోతుల గడ్డలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ప్రకాశ్‌రావు ప్రారంభించారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి

నర్సంపేట : ఎస్సీ వర్గీకరణను సత్వరమే చేపట్టాలని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్, మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ బిల్లు జాప్యాన్ని నిరసిస్తూ ఈనెల 23నుంచి మార్చి 15వరకు ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 15న ఉప్పల్ హైవే దిగ్బంధం, మార్చి 25న ఢిల్లీ జంతర్ మంతర్‌లో మహాయుద్ధ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ఆమోదించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వేల్పుగొండ రాజు, శ్రీనివాస్‌చారి, అక్బర్, సాంబన్న, సుధాకర్, శోభన్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణతోనే జీవాల వృద్ధి



నెక్కొండ: గొర్రెకు నట్టల మందు వేస్తున్న మమత



నర్సంపేట రూరల్: చంద్రయ్యపల్లిలో..

నర్సంపేట రూరల్ : నట్టల నివారణతోనే జీవాలు వృద్ధి చెందుతాయని, జీవాల యజమానులు నట్టల మందును వేయించాలని భాంజీపేట పశువైద్యాధికారి వింధ్య అన్నారు. నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో నట్టల నివారణ మందులను సర్పంచ్ బరిగెల లావణ్యకిషోర్, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డిలు బుధవారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పశువులు ఉచితంగా నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సత్యనారాయణ, అన్వేష్ జయరాం, సతీష్, రైతులు పాల్గొన్నారు.

నట్టల నుంచి జీవాలను కాపాడుకోవాలి


నెక్కొండ : గొర్రెలు, మేకల కాపర్లు తగు జాగ్రత్తలు పాటించి తమ జీవాలను కాపాడుకోవాలని పశువైద్యాధికారి మమత అన్నారు. మండలంలోని ముదిగొండ, సీతారాంపురం, హరిశ్చంద్రు తండా, దీక్షకుంట గ్రామాల్లో బుధవారం జీవాలకు ఆమె నట్టల నివారణ మందు వేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గోపాలమిత్రలు, జీవాల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స కంటే నివారణే ఉత్తమం


సంగెం : జీవాలకు వ్యాధులు సోకిన తర్వాత చికిత్స చేయించే కంటే నివారణ చర్యలు ఎంతో ఉత్తమమని ఎంపీపీ కళావతి అన్నారు. బుధవారం మండలంలోని కుంటపల్లిలో గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావటి వెంకటయ్య, పశువైద్యాధికారి వల్లె రాజు, సిబ్బంది బాణ్య, జితేందర్, నాయకులు, గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : జీవాలు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా నట్టల నివారణ మందును తాగించాలని డాక్టర్ హరీష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని లింగిగిరిలో జీవాలకు ఉచిత నట్టల నివారణ మందును వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదారపు భాస్కర్, ఉప సర్పంచ్ బూరుగు రాజశేఖర్, వార్డు సభ్యులు, సిబ్బంది ఉన్నారు.



సంగెం: కుంటపల్లిలో..



చెన్నారావుపేటలో..

సంక్షిప్త సమాచారం

సౌండ్ సిస్టం బహూకరణ

ఖానాపురం : మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో డప్పు కళాకారులకు అదే గ్రామానికి చెందిన మాద్రాజు రేణుక–వెంకన్న దంపతులు సౌండ్ సిస్టంను బుధవారం బహూకరించారు.

దేవాలయానికి ఇన్వర్టర్..

నర్సంపేట : నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి–స్వప్న దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజా ప్రతినిధులు దేవాలయానికి రూ.30వేల విలువ చేసే ఇన్వర్టర్ బ్యాటరీ అందజేశారు.

నోట్ బుక్స్, స్టేషనరీ అందజేత



నర్సంపేట : గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్కండేయ కాలనీలో చిన్నారులకు బుధవారం వనప్రేమి అవార్డు గ్రహీత గోకా రామస్వామి నోట్ బుక్స్, స్టేషనరీ అందజేశారు. కార్యక్రమంలో మార్కండేయ నగర్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు పెండెం శివానంద్, గౌరవ అధ్యక్షుడు బాల్నె సర్వేశం, సుభాష్, జడగ శ్రీనివాస్, రాజశేఖర్, మల్లేషం పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గట్ల సోమయ్య ఇటీవల మృతిచెందాడు. కాగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం రూ 5వేల సాయంను అందించారు.

పశువైద్య శిబిరం

రాయపర్తి : మండలంలోని ఊకల్ గ్రామంలో బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వర్ధన్నపేట, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించారు.

కొమ్మాలలో ప్రత్యేక పూజలు

గీసుకొండ : మండలంలోని కొమ్మాల లక్ష్మినరసింహస్వామి ఆలయంలో నూతన రాజగోపుర ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జాతరకు రాజకీయ ప్రభలు సిద్ధం

గీసుకొండ : మండలంలోని ప్రసిద్ధ కొమ్మాల లక్ష్మినరసింహ జాతర హోళి పండుగ నుంచి ప్రారంభం కానుండగా బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయ ప్రభలను సిద్ధం చేస్తున్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కొమ్మాల స్టేజ్ వద్ద ప్రభలను తరలించడానికి సన్నద్ధం అవుతున్నారు. కార్యక్రమంలో విశ్వనాథపురం సర్పంచ్ అంకతి నాగేశ్వరరావు, నాయకులు రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన విజయలక్ష్మీ మహిళా పొదుపు సంఘం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి కావడంతో బుధవారం మహిళలు సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలతో సందడి చేశారు.

క్షమాపణ చెప్పాలి

నల్లబెల్లి : ఛత్రపతి శివాజీ మహరాజ్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన లింగంపల్లి కిషన్ రావు ఆరె కులస్తులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఇంగ్లే శివాజీ అన్నారు.

భూమి పూజ

సంగెం : మండలంలోని ఎల్లుగొర్‌రంగంపేట నూతన గ్రామపంచాయతీ భవనం, మున్నూరు కాపు కమ్యూనిటీ భవనం నిర్మాణానికి సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఎంపీటీసీ బానోత్ పద్మ బుధవారం భూమి పూజ నిర్వహించారు.

ప్రజా పంథా ఆవిర్భావ దినోత్సవం

చెన్నారావుపేట : సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఎగురవేశారు.

అల్యూమినీ అసోసియేషన్ ఏర్పాటు

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం జెడ్పీ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాల సందర్భంగా అల్యూమినీ అసోసియేషన్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గాదె దయాకర్, ఉపాధ్యక్షుడిగా గట్టికొప్పుల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా రామ వెంకటనారాయణ, సంయుక్త కార్యదర్శిగా నమిండ్ల సాంబయ్య, కోశాధికారిగా కొట్టి ముత్తిలింగం, కమిటీ మెంబర్లుగా కొమ్ముల భిక్షపతి, పర్శ మోహన్, ఇమ్మాన్యుయల్, శ్రీకాంత్, సంజీవ, శ్రీనివాస్, సదానందం, ప్రభాకర్, పులిరాజ్, ప్రత్యేక సలహాదారులుగా సమ్మయ్య ఎన్నికైనట్లు హెచ్‌ఎం సుజాత తెలిపారు.

కూలీలకు అధికంగా పనులు కల్పించాలి

ఏపీడీ వీరమల్ల సాయిచరణ్

ఖానాపురం : ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు అధిక పని దినాలు కల్పించాలని ఏపీడీ వీరమల్ల సాయిచరణ్ అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం సమీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ మంది కూలీలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతీ నర్సరీలో ఆరు వేలకు తగ్గకుండా మొక్కలు పెంచాలని సూచించారు. అమృత్ సరోవర్ పథకంలో భాగంగా మిషన్ కాకతీయలో చేయని చెరువుల్లో పూడిక మట్టి తీయడం, తూముల మరమ్మతులు వంటి పనులను ఉపాధి హామీ కూలీలతో చేయించాలన్నారు. ఉపాధిహామీ పనులకు వచ్చే కూలీలకు బ్యాంకు పాస్‌బుక్, ఆధార్ కార్డు, జాబ్ కార్డుకు అనుసంధానం చేయాలన్నారు. ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మస్టర్లు పెండింగ్ లేకుండా ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ డీఎల్‌పీఓ కీర్తిప్రభాకర్, ఎంపీఓ పసరగొండ రవి, ఏపీఓ సునీత, ఈసీ అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'ఆరె కులస్తులది ఒకటే సంఘం'

దుగ్గొండి : రాష్ట్రవ్యాప్తంగా ఆరె కులస్తులది ఒకటే సంఘం అని అందులో రెండు సంఘాలకు తావులేదని ప్రతి ఆరె కుల బాంధవుడు గమనించాలని ఆరెకుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఆరెకుల సంఘం సమావేశం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శివాజీ మహారాజును దూషించడం, కుల సంఘాన్ని దుర్భాషలాడటం ఓబీసీ సమస్యను తప్పుదారి పట్టించినట్లుగా భావిస్తున్నామన్నారు. అనేక కారణాల వల్ల లింగంపల్లి కిషన్‌రావు ఆరెకుల సంక్షేమ సంఘం నుంచి గతంలోనే బహిష్కరించడం జరిగిందన్నారు. ఐక్యతను దెబ్బతీసే విధంగా కిషన్‌రావు వేసే కమిటీలకు ప్రాధాన్యత ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లాండే రమేష్, గుండెకారి రంగారావు, ఒలిగే నర్సింగరావు, జమలాపురం రాజేశ్వర్‌రావు, అల్లాపురం గోపాల్‌రావు, హింగే రామారావు, ఆరె కులస్తులు పాల్గొన్నారు.